# Engineers day celebrations

USHA RAMA COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY has celebrated ENGINEER’s DAY on 15 September 2023. The chief guest, BSNL divisional engineer S.Ramarao has said about MOKSHAGUNDAM VISWESHWARAYYA’s journey to students. On this occasion technical quiz, paper presentation, poster presentation and model making events has been conducted by the college. Winners have been encouraged by prizes.








# సమాజంలో ఇంజనీర్లదే కీలకపాత్ర

**ఉంగుటూరు, సెప్టెంబరు 15(ప్రభన్యూస్):** సామాజికాభివృద్ధిలో ఇంజనీర్లదే కీలక పాత్ర అని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్‌వి ప్రసాద్ అన్నారు. ఇంజనీర్ల మార్గదర్శకులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం పురస్కరించుకుని జరుపుకునే ఇంజనీర్స్ డేను గురువారం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించడానికి ప్రాంట్ ఇంజనీరింగ్ పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

16/09/2023 | Krishna | Page : 12
Source : https://epaper.prabhanews.com/

# ఉషారామ కళాశాలలో ఘనంగా ఇంజనీరింగ్స్ డే వేడుకలు






**ఉంగుటూరు, ఉదయతార ,** ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారాము ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం ఆద్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం అశోక్ సందా ,ప్రింట్ 3డి టెక్నాలజీస్ (తిరుపతి )మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.కె.సి గణేష్ ,అలాగే ఈసీ విభాగం వారు నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ బిఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్ ఎస్ రామారావు లు పాల్గొని విద్యార్థులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు . 3డి ప్రింటింగ్ అనే అంశంపై రెండు రోజులు వర్క్ షాప్ ను నిర్వహించగా ఈ సందర్భంగా విచ్చేసిన డి జి ఎం అశోక్ సంద మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందించే స్కీముల గురించి వివరించారు. ఎండి గణేష్ మాట్లాడుతూ 3డి ప్రింటింగ్ యొక్క ప్రాముఖ్యతను గురించి క్షుణ్ణంగా తెలియచేసారు. బిఎస్ఎన్ ఎల్ డి ఇ రామారావు మాట్లాడుతూ సమాజానికి విద్యార్థులు ఏ విధంగా ఉపయోగపడాలని,ఎటువంటి వాటిపై శిక్షణ తీసుకుంటే ఉద్యోగ అవకాశాలు వస్తాయనే అంశాలపై వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి వి కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ఇంజనీరింగ్ పాత్ర కీలకమైనదన్నారు. డైరెక్టర్ డా కుర్ర రాజశేఖరరావు మాట్లాడుతూ ఇంజనీర్లకు మార్గదర్శకులుగా శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిలిచారని ,ఆయన చేసిన సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై వివరించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పరిశోధనలపై నిర్వహించిన పోటీలలో ,గెలుపొందిన విజేతలకు సుంకర రాంబ్రహ్మం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంజనీరింగ్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ సి ఇ విభాగాదిపతి డా బత్తుల నాంచారయ్య, హెచ్ ఓ డి సి ఎస్ ఇ అండ్ ఎ ఐ కె .వి.ఎన్. వి సత్యశ్రీ , మెకానికల్ ఇంజనీర్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ మధుసూదన్ ,ఇతర విభాగాధిపతులు , అధ్యాపకులు గెస్ట్ లెక్చరర్ రామారావు ,కోఆర్డినేటర్ ఎంకె కిషోర్ ,టి శ్రీధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.